www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily | సోమవారం 24,ఆగస్టు, 2026



## బోనాల పండుగ
# తెలంగాణ సంస్కృతికి ప్రతీక

ప్రజలంతా సుఖసంతోషాలతో వర్ధిల్లాలి

ప్రకృతిని ఆరాధించే విశిష్ట పండుగ బోనాలు

భక్తిభావం, ఐక్యతను పెంపొందించే వేడుక

కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

కొత్తగూడెం అర్బన్ (భద్రాద్రిన్యూస్) : బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక అని, ప్రజలంతా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆకాంక్షించారు. లక్ష్మీదేవిపల్లి పరిధిలోని సింగరేణి బంగ్లోస్ గేటు సమీపంలో వెలసిన శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం శ్రావణమాస బోనాల పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులకు శ్రావణ బోనాల శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రకృతిని, పర్యావరణాన్ని కాపాడే గొప్ప సంప్రదాయం మన పండుగల్లో దాగి ఉందని పేర్కొన్నారు. గ్రామాలు, పట్టణాలు సుభిక్షంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగుండాలని కోరుతూ భక్తిశ్రద్ధలతో ప్రజలు..

2వ పేజీలో...



## మండల అధికారులు నిర్లక్ష్యానికి
# పల్లె ప్రజలు బలి

కామేపల్లిలో పడకేసిన పారిశుధ్యం...కంపిస్తున్న పల్లెలు

పంచాయతీలకు సందర్శించ కుండా మంగళం పాడుతున్న మండల పంచాయతీ అధికారి

ఇదే అదునుగా చూసుకుంటున్న పంచాయతీ కార్యదర్శులు

ఏజెన్సీ అలవెన్సులు పొందుతూ పట్టణాల నుంచే రాకపోకలు

గ్రామ ప్రజల సేవలు శూన్యం

ప్రభుత్వం నుండి దండిగా ఏజెన్సీలు

అలవెన్సులు గ్రామాల నుండి పొందుతున్న ఉద్యోగులు

గ్రామంలో స్థానికంగా ఉన్నట్టు ఇంటి నెంబర్ తో గ్రామ కార్యదర్శి నుండి పొందుతున్న

ధ్రువపత్రాలు వివిధ శాఖల ఉద్యోగులు

జిల్లా వివిధ శాఖల ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలని ప్రజాసంఘాల డిమాండ్

2 లో..

## ఎమ్మెల్యేను అడ్డుకున్న గ్రామస్తులు



3లో

-గుంతల మయంగా ఉన్న రోడ్డును బాగుచేయాలంటూ గ్రామస్థులు రోడ్డుపై బయటాయింపు

-ఎమ్మెల్యే ను అడ్డుకునే యత్నం

- ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమణ

చండ్రుగొండ/ జూలూరుపాడు (భద్రాద్రి న్యూస్) ప్రతినిధి: మండలంలోని గుర్రాయిగూడెం నుండి చండ్రుగొండ వెళ్లే రహదారి రోడ్డు మొత్తం గుంతలు మయంగా ఉంటడంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గుర్రాయిగూడెం ఇందిరమ్మ ఇళ్ల..

# మండల అధికారులు నిర్లక్ష్యానికి పల్లె ప్రజలు బలి





**కామేపల్లి,ఆగస్టు 23(భద్రాద్రి న్యూస్):**

వర్షాకాలం రానే వచ్చింది.. పల్లెల్లో రోగాలు పంజా విసురుతూనే ఉన్నాయి.. కానీ వాటిని అరికట్టి ప్రజారోగ్యాన్ని కాపాడాల్సిన మండల పంచాయతీ అధికారి (ఎంపీఓ) అసలు చలనమే కరువైంది. ఖమ్మం జిల్లా ఇల్లందు నియోజక వర్గం పరిధిలోని కామేపల్లి మండలంలో పారిశుధ్య నిర్వహణ పూర్తిగా అస్తవ్యస్తంగా మారి గ్రామాలు విష జ్వరాలతో కంపిస్తున్నా అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పంచాయతీ కార్యదర్శుల పనితీరును పర్యవేక్షించాల్సిన ఎంపీఓ,తన కార్యాలయానికే కాకుండా గ్రామ పంచాయతీలో జరుగుతున్న పనులకు ఇటు కాంట్రాక్టు సర్పంచుల బిల్లులు కమిషన్లకు పరిమితం కావడంపై మండల ప్రజలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు.

**పర్యవేక్షణ శూన్యం..**

చుట్టపుచూపుగా కార్యదర్శులు ఇదే ఆదునుగా చూసుకొని మండల కేంద్రం కామేపల్లితో పాటు రామకృష్ణాపురం, ఊట్కూర్, జోగుగూడెం,తాళ్ల గూడెం,టేకుల తండా, పింజరమడుగు, పాత లింగాల, కొత్తలింగాల, బర్లగూడెం, పొన్నెకల్,ముచ్చర్ల, జాస్తిపల్లి, మద్దులపల్లి కెప్టెన్ బంజారా తదితర గ్రామాల్లో ఎక్కడి కక్కడ మురుగు నీరు నిలిచిపోయి, చెత్త కుప్పలు పేరుకుపోయాయి. వీధుల్లో వెదజల్లుతున్న దుర్గంధంతో జనం ముక్కు మూసుకొని ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడింది. పంచాయతీ కార్యదర్శులు విధులకు చుట్టపుచూపుగా వచ్చిపోతున్నారని, డ్రైనేజీలను శుభ్రం చేయించే నాథుడే కరువయ్యాడని స్థానికులు ఆరోపిస్తున్నారు. కార్యదర్శుల నిర్లక్ష్యానికి అడ్డుకట్ట వేయాల్సిన ఎంపీఓ కనీసం ఏ ఒక్క గ్రామాన్నీ ఆకస్మిక తనిఖీ చేసిన దాఖలాలు లేకపోవడం గమనార్హం.అలాగే చూస్తూ ఉంటే

**ఏజెన్సీ అలవెన్సులు మంజూరు..చేసే సేవలకేమో ఎసరు!**

ఏజెన్సీ పరిధిలోని గిరిజన పల్లెల్లో స్థానికంగా నివాసం ఉండాలని ఆదేశం ఉన్నప్పటికీ అధికారులు భే ఖాతరు చేస్తూ పట్టణాల నుంచే రాకపోకలు నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయకుండా నిర్లక్ష్యంగా వారిస్తూ జిల్లా హెడ్ కోటర్ లో నివాసముంటూ ప్రజలకు అందుబాటులో లేకుండా ఉండకపోవడంతో ప్రజలు జన్మించలేకపోతున్నారు వీరికి గాడిలో తీసుకొచ్చే అధికారులు ఏం చేస్తున్నారో తెలియటం లేదు ప్రజలకు సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా జీతంతో పాటు'ఏజెన్సీ అలవెన్సులు' చెల్లిస్తోంది.అయితే, అలవెన్సులు సక్రమంగా పొందుతున్న ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శులు, వైద్యారోగ్య శాఖ సిబ్బంది విద్యాశాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు మాత్రం క్షేత్రస్థాయిలో ఉండటం లేదు. ఖమ్మం ఇతర సమీప పట్టణాల నుంచి రాకపోకలు సాగిస్తూ, అత్యవసర సమయాల్లో ప్రజలకు అందుబాటులో ఉండటం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కనీసం గ్రామాల్లో హెల్త్ క్యాంపులు కూడా నిర్వహించకపోవడంతో జనం ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయించి రూ.వేలు గుమ్మరించుకుంటున్నారు.

**జిల్లా కలెక్టర్, డీపీఓ స్పందించాలి!**

బాధ్యతారాహిత్యంతో వ్యవహరిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఎంపీఓ మండల అభివృద్ధి అధికారి మండల పంచాయతీ అధికారి పర్యవేక్షణ లేకపోవడంతో మండల పంచాయతీ అధికారి పై జిల్లా ఉన్నతాధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా వివిధ గ్రామాల ప్రజలు కుల సంఘాల ప్రజాసంఘాల నాయకులు ప్రతిపక్ష రాజకీయ అనుబంధ సంఘాల నాయకులు వివిధ శాఖల అధికారులను గుర్తు చేస్తూ కోరుతున్నారు.

# బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక

**మొదటి పేజీ తరువాయి**

అమ్మవార్లను కొలవడం మన ఆచారమన్నారు. ఇలాంటి ఉత్సవాలు సమాజంలో సోదరభావం, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన వివరించారు. పోచమ్మ తల్లి చల్లని దీవెనలతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, శాంతిసౌభాగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, కొత్తగూడెం మున్సిపల్ మేయర్ మూడ్ గణేష్, ఆలయ ధర్మకర్త రాజ్య పాల్గొన్నారు.

# త్వరలో కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ సేవా కేంద్రం

**ప్రజలకు తీరనున్న పాస్‌పోర్ట్ కష్టాలు**

**కొత్తగూడెం హెడ్ పోస్టాఫీసులో ఏర్పాటుకు చర్యలు**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**లక్ష్మి దేవిపల్లి, ఆగస్టు 23 (భద్రాద్రిన్యూస్):**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలోని హెడ్ పోస్టాఫీసులో త్వరలోనే పోస్ట్ ఆఫీస్ పాస్‌పోర్ట్ సేవా కేంద్రం (పిఓపిఎస్కె) ఏర్పాటు కానుందని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. కొత్తగూడెంలో పాస్‌పోర్ట్ కేంద్రం ఏర్పాటు చేయాలని తాను కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు, ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి సమర్పించిన లేఖలు, సంప్రదింపులపై అధికారులు సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ఈ మేరకు హైదరాబాద్ ప్రాంతీయ పాస్‌పోర్ట్ అధికారి అనుమతితో కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పీఎస్‌పీ డివిజన్ అండర్ సెక్రటరీకి పరిశీలన నిమిత్తం ప్రతిపాదనలు పంపించినట్లు వివరించారు. కొత్తగూడెం ప్రధాన పారిశ్రామిక, గనుల, వాణిజ్య కేంద్రంగా విస్తరించి ఉందని, ఇక్కడి నుంచి విదేశాలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో ఉన్నారని చెప్పారు. ప్రస్తుతం పాస్‌పోర్ట్ సేవల కోసం 75 కిలోమీటర్ల దూరంలోని ఖమ్మం, మహబూబాబాద్ కేంద్రాలకు వెళ్లాల్సి వస్తోందని గుర్తుచేశారు. దీనివల్ల వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, ప్రజలు సమయం, డబ్బు వృథా చేసుకుంటూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ అనంతరం కొత్తగూడెం ప్రత్యేక జిల్లా కేంద్రంగా మారినందున ఇక్కడే పూర్తిస్థాయి కేంద్రం అవసరమని స్పష్టం చేశారు. ఈ సమస్యను కేంద్ర మంత్రిత్వ శాఖ దృష్టికి తీసుకెళ్లి అనుమతులు సాధించేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామని తెలిపారు. త్వరలోనే కేంద్రం నుంచి అధికారిక ఆదేశాలు వెలువడి పాస్‌పోర్ట్ సేవా కేంద్రం అందుబాటులోకి రానుందని కొనున్నాయి కూనంనేని తెలిపారు.

# ఉషోదయ పీపుల్స్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన మేయర్ గణేష్







**నిర్వాహకులను అభినందించిన నయీమ్ ఖురేషి..**

**భద్రాద్రి కొత్తగూడెం ,ఆగస్టు 23(భద్రాద్రిన్యూస్ ):-**

మహిళల చిరు వ్యాపారాలు తన ఇంటి జీవనానికే కాకుండా సమాజానికి సైతం మేలు చేసే విధంగా ఉపయోగపడతాయని కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ అన్నారు.

చిరు వ్యాపారస్తులను మహిళలను ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఉషోదయ సంస్థ నిర్వహించినటువంటి పీపుల్స్ ఎగ్జిబిషన్ ను ఆదివారం ఉదయం కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్ రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి ప్రారంభించారు.

షాపింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన అనంతరం ప్రతిష్టాలను తిరుగుతూ వ్యాపారస్తులను పరిచయం చేసుకొని వారితో ముచ్చటించారు. ఎంతో వ్యయ ప్రయాసలకు ఓర్చి దూరప్రాంతాల నుండి కొత్తగూడెం ఉర్దూగర్ ఫంక్షన్ హాల్లో జరిగే పీపుల్స్ ఎగ్జిబిషన్ వరకు రావడం నిజంగా అభినందనీయమని రాష్ట్ర మైనారిటీ నాయకులు ఉర్దూగర్ చైర్మన్ డాక్టర్ నయీమ్ ఖురేషి అన్నారు. ఉర్దూగర్లో ఇటువంటి చిన్న వ్యాపారస్తులను ప్రోత్సహించే స్టాల్స్ ను ఏర్పాటు చేయడం నిజంగా చాలా గొప్ప కార్యక్రమాన్ని నిర్వాహకులను డాక్టర్ నయీమ్ ఖురేషి, ప్రముఖ రియల్టర్ ఖలీల్ అభినందించారు. ఈ ఎగ్జిబిషన్ సందర్శించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక లక్కీ డిప్ మరియు లక్కీ డ్రాలో పాల్గొనే అవకాశం ఉండడంతో సందర్శకులు సైతం బహుమతులు అందుకున్నారు. అంతేకాకుండా ఈ ఎగ్జిబిషన్లో వ్యాపారాలు నిర్వహించే ప్రతి ఒక్కరు కూడా ప్రత్యేకమైన బహుమతులతో సందర్శకులను ఆకర్షించారు ఈ పీపుల్స్ ఎగ్జిబిషన్లో ముఖ్యంగా ఇమిటేషన్ జ్యువెలరీ, చీరలు, చిన్నపిల్లల డ్రస్సులు, ఫ్యాషన్ మెన్స్ వేర్లు, రాఖీ స్టాల్స్, ఆయుర్వేద ప్రోడక్ట్స్, బ్యూటీ ప్రొడక్ట్స్, టాయ్స్ లెదర్ ప్రొడక్ట్స్ ఇంకా అనేక రకాల గేమ్స్ అండ్ హెల్త్ ప్రొడక్ట్స్ స్టాల్స్ అందరినీ ఆకట్టుకున్నాయి, ప్రత్యేకంగా సోలార్ మరియు స్టీల్ డోర్స్ కు సంబంధించిన స్టాల్స్ సైతం విశేషంగా ఆకట్టుకున్నాయి ఈ ఎగ్జిబిషన్లో అందరూ మహిళా వ్యాపారస్తులే కావడం విశేషం. ఈ కార్యక్రమంలో ఉషోదయ సంస్థ నిర్వాహకులు ఇమంది ఉదయ్ కుమార్ కృష్ణవేణి మాడెం వేణుగోపాల్ వసుధ, ఇమంది గణేష్ ఇమంది హరికృష్ణ సుష్మ రాజ్ భరత్ లక్ష్మి మరియు తరుణ్, సమీర్, హర్ష, భాను, సాయి ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# టేకులగూడెంలో ఘనంగా బోనాల పండుగ



**ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించిన మహిళలు**

**గ్రామ ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్న సర్పంచ్ గుమ్మడి సందీప్**

**టేకులగూడెం, ఆగస్టు 23 (భద్రాద్రి న్యూస్ రాములు ):**

తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయాల్లో భాగమైన బోనాల పండుగను టేకులగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ముత్యాలమ్మ తల్లికి మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. మట్టి కుండలు, రాగి కుండల్లో అన్నం, పాలు, బెల్లంతో నైవేద్యాన్ని తయారు చేసి అమ్మవారికి సమర్పించారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుమ్మడి సందీప్ బోనాల పండుగలో పాల్గొని ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బోనాల పండుగకు రాష్ట్ర పండుగగా గుర్తింపు లభించడంతో మరింత ప్రాచుర్యం పొందిందన్నారు. 'బోనం' అనే పదం 'భోజనం' నుంచి ఏర్పడిందని తెలిపారు.

గ్రామం పచ్చగా కళకళలాడాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, టేకులగూడెం గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ముత్యాలమ్మ తల్లిని కోరుకున్నట్లు సర్పంచ్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గుమ్మడి ఎర్రయ్య, ముత్తి రామారావు, గుగ్గిల రామారావు, దోమల నాగేశ్వరరావు, కొడం సీతారాములు, ఉపసర్పంచ్ బిక్కసాని భాస్కర్‌రావు, పాలకవర్గ సభ్యులు దోమల సీత, కొడం రమణ, గుమ్మడి నరసింహారావుతో పాటు గ్రామ మహిళలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని బోనాలు సమర్పించారు.

భద్రాద్రి న్యూస్
తెలుగు దినపత్రిక

సోమవారం 24,ఆగస్టు, 2026

## దశ దిన కర్మలో పాల్గొన్న ఎం.డి ఫజల్ బక్షీ



**చంద్రుగొండ/జూలూరుపాడు(భద్రాద్రి న్యూస్ ) ప్రతినిధి:**
చంద్రుగొండ మండలంలోని బెండాలపాడు గ్రామంలో పోడియం తులసమ్మ దశ దిన కర్మకు హాజరై వారి చిత్ర పటానికి పూల నివాళులర్పించిన జిల్లా సేవాదళ్ ఉపాధ్యక్షులు ఎం.డి. ఫజల్ బక్షీ , స్థానిక సర్పంచ్ బొర్రా లలిత బెండాలపాడు సేవాదళ్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆంగోత్ రమేష్ , మరియు వారి కుటుంబ సభ్యులు పోడియం రాఘవయ్య, పోడియం రవి, గ్రామస్తులు వర్స వీరభద్రం, మల్లం వెంకటేష్, రేసు సురేందర్, పొట్ట వెంకటేష్, ఎట్టి బుచ్చి రాములు, పద్దం రమేష్, మహిళ బచ్చుల రమణ తదితరులు పాల్గొన్నారు .

## సేవాలాల్ సేన నూతన కమిటీ ఎన్నిక

**-నియామక పత్రాలు అందజేసిన జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహారావు**



**జూలూరుపాడు/చంద్రుగొండ(భద్రాద్రి న్యూస్)ప్రతినిధి:**
సేవాలాల్ సేన రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలు, మార్గదర్శకత్వంలో గిరిజనుల హక్కులు, సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణే లక్ష్యంగా సేవాలాల్ సేన జూలూరుపాడు మండల నూతన కమిటీని ఆదివారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు భుక్యా నరసింహారావు పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులకు నియామక పత్రాలను అందజేసి అభినందించారు. నూతన మండల కార్యవర్గం: మండల అధ్యక్షుడు గా గంగావత్ నవీన్,ఉపాధ్యక్షులు గా రత్న నాయక్,ప్రధాన కార్యదర్శి గా దుర్గ ప్రసాద్ ,కార్యదర్శిగా హరిబాబు ,సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా రాజారామ్ లను ఈ సందర్భంగా నూతన బాధ్యులు అప్పగించారు ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ... గిరిజనుల సమస్యల పరిష్కారానికి, సేవాలాల్ సేన ఆశయాల సాధనకు నిరంతరం కృషి చేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా కన్వీనర్ భుక్యా వినోద్ కుమార్ రాథోడ్, కొణిజర్ల మండల అధ్యక్షులు లకావత్ దేవేందర్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటిన ఆటో యూనియన్

**ఆటో కార్మికుడు గగ్గూరి రాంబాబు అనారోగ్యంతో మృతి.**
**కుటుంబానికి CITU ఆటో యూనియన్ రూ.6 వేల ఆర్థిక సాయం.**



**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 23,**
వెంకటాపురం మండలం బి.సి.మరిగూడెం గ్రామానికి చెందిన ఆటో కార్మికుడు గగ్గూరి రాంబాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. దీంతో జుఖఖ ఆధ్వర్యంలో ఆటో కార్మికులు సమావేశమై కుటుంబాన్ని ఆదుకోవాలని తీర్మానించారు. ఆదివారం యూనియన్ తరపున రూ.6 వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. పిల్లల చదువుకు, కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని నాయకులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బట్ట సుధాకర్, సయ్యద్ అజ్మీల్, అశోక్, జయరాజు, గట్టు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను అడ్డుకున్న గ్రామస్తులు







**-గుంతల మయంగా ఉన్న రోడ్డును బాగుచేయాలంటూ గ్రామస్థులు రోడ్డుపై బయటాయింపు**
**-ఎమ్మెల్యే ను అడ్డుకునే యత్నం**
**- ఎమ్మెల్యే హామీతో ఆందోళన విరమణ**

**చంద్రుగొండ/ జూలూరుపాడు (భద్రాద్రి న్యూస్) ప్రతినిధి:**
మండలంలోని గుర్రాయిగూడెం నుండి చంద్రుగొండ వెళ్లే రహదారి రోడ్డు మొత్తం గుంతలు మయంగా ఉంటడంతో గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారే ఆదినారాయణ గుర్రాయిగూడెం ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమానికి వెళ్తుండగా గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి అడ్డుకునే యత్నం చేశారు. పోలీసులు ముందుగా వచ్చి నచ్చచెప్పే ప్రయత్నం చేసినప్పటికీ గ్రామస్తులు వినకపోవడంతో ఎమ్మెల్యే వారి వద్దకు వచ్చి నూతన రోడ్డు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దీనితో ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గత మూడు సంవత్సరాలుగా రోడ్డు మొత్తం గుంటల మయంగా మారి అస్తవ్యస్తంగా తయారు అయ్యిందని అన్నారు. వర్షాకాలం వస్తే చాలు రైతులు, గ్రామస్తులు, స్కూల్ పిల్లలు ఆ రోడ్డుపై వెళ్లాలంటే నరకం చూడాల్సి వస్తుందని అన్నారు. గ్రామంలో ఎమ్మెల్యే కార్యక్రమం ఉండటంతో ఆయన దృష్టికి సమస్యను తీసుకువెళ్లాలని గ్రామస్తులతో కలిసి నిరసన చేపట్టామని వారు తెలిపారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-చంద్రుగొండ మండల పర్యటనలో పేర్కొన్న ఎమ్మెల్యే**
**- రావికంపాడు గ్రామంలో బోనాల పండుగకు హాజరైన ఎమ్మెల్యే**
**- ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు**

**చంద్రుగొండ/ జూలూరుపాడు (భద్రాద్రి న్యూస్) ప్రతినిధి:**
మండల పరిధిలోని గుర్రాయి గూడెం,రావికంపాడు గ్రామాలలో అశ్వారావుపేట నియోజక వర్గ శాసన సభ్యులు జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించారు మొదట గుర్రాయిగూడెం గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పూర్తి కాబడి నిర్వహించిన గృహప్రవేశ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కల నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు ఇదే గ్రామానికి చెందిన పాయం మాధవి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు,ఈ పర్యటనలో భాగంగా ఇటీవల హైదరాబాద్ చీఎమ్ హాస్పిటల్లో చికిత్స పొంది విశ్రాంతి తీసుకుంటున్న రామిశెట్టి నరసింహస్వామి, అలాగే విశ్రాంతి తీసుకుంటున్న షేక్ అమీర్ లను వారి నివాసాలకు వెళ్లి పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ ధైర్యం చెప్పారు.అలాగే ఇటీవల కాంగ్రెస్ పార్టీ గ్రామ సేవాదళ్ అధ్యక్షులు రేఖం నరేష్ మాతృమూర్తి రేఖాం కాంతమ్మ మృతి చెందిన సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు,కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం రావికంపాడు గ్రామంలో అత్యంత వైభవంగా నిర్వహించిన గ్రామ దేవతల బోనాల ఉత్సవాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి,సంక్షేమానికి తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, ప్రజల సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.









# ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పరామర్శ

**శ్రీ.శే. కంగాల ముత్యాలక్క దశదిన కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు**



**దుమ్ముగూడెం, భద్రాద్రి న్యూస్ ఆగస్టు23**
దుమ్మగూడెం మండలం రామచంద్రునిపేట గ్రామంలో సర్పంచ్ కంగాల నాగయ్య గారి తల్లి శ్రీ.శే. కంగాల ముత్యాలక్క గారి దశదిన కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కంగాల ముత్యాలక్క గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి తెల్లం సీతమ్మ, మాజీ జడ్పీటీసీ అన్నే సత్యాలు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ ముర్రం వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంజా శ్రీనివాసరావు, పూజారి సూర్యచంద్రరావు, వీరమాచినేని సునీల్, మోతుకూరి శ్రీకాంత్, కొండపల్లి నరేంద్ర, అల్లాడి వెంకటేష్, బుర్రం మానేశ్వరరావు, తెల్లం రామకృష్ణ, మాజీ ఎంపీటీసీ సోడే తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే సర్పంచ్‌లు కల్లూరి ఆదినారాయణ, మట్టా వెంకటేశ్వరరావు, పొడియం సుబ్బారావు, తునికి జయరావు, శ్యామల రవివర్మ, కుర్సం రవి, సరియం రాజమ్మ, రేగుబల్లి ఉపసర్పంచ్ ఎస్‌కే ఖాదర్ బాషా, ఆదివాసీ నాయకులు సోయం కామరాజు తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ నిర్వహణ





**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 23 (భద్రాద్రిన్యూస్ ):**
గంగపుత్ర సంఘం, జూబ్లీ పుర--సారధి నగర్ వారి ఆధ్వర్యంలో ముత్యాలమ్మ బోనాల పండుగను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం కొనసాగుతున్న ఆనవాయితీ, సంప్రదాయాలను పాటిస్తూ భక్తిశ్రద్ధలతో ఈ బోనాల వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి, నెత్తిన బోనాలను ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో ఊరేగింపుగా బయలుదేరారు. యువకులు, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని మేళతాళాలు, డప్పు చప్పుళ్లతో జూబ్లీ పుర, సారధి నగర్ పురవీధుల్లో ఉత్సాహభరితంగా ఊరేగింపు నిర్వహించారు. భక్తుల జయజయధ్వానాలు, అమ్మవారి నామస్మరణలతో పరిసర ప్రాంతం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది.

అనంతరం ఊరేగింపు ముత్యాలమ్మ గుడి సెంటర్‌కు చేరుకోగా మహిళలు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని వేడుకున్నారు.

ఈ సందర్భంగా గంగపుత్ర సంఘం జూబ్లీ పుర--సారధి నగర్ అధ్యక్షులు కన్నం రమేష్, ప్రధాన కార్యదర్శి గోధుమల శ్రీనివాసరావు, కోశాధికారి సోమనబోయిన కుమార్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం ముత్యాలమ్మ బోనాల పండుగను సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. అమ్మవారి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని, ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు.

ప్రత్యేకంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, అంటువ్యాధులు ప్రబలకుండా ప్రజలను అమ్మవారు చల్లగా చూడాలని, ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం ప్రసాదించాలని కోరుతూ ప్రత్యేక మొక్కులు చెల్లించినట్లు తెలిపారు. ప్రజలందరూ ఐకమత్యంతో, సోదరభావంతో పండుగలను నిర్వహించుకోవాలని, మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచారాలను భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

ముత్యాలమ్మ అమ్మవారి ఆశీస్సులతో జూబ్లీ పుర, సారధి నగర్ ప్రాంతాలతో పాటు ఖమ్మం నగర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరి ఇంట అమ్మవారి ఆశీస్సులు ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కన్నం ప్రసన్న కృష్ణ, నగర అధ్యక్షులు చేతి కృష్ణ, మాజీ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, మాజీ కౌన్సిలర్స్ వంగాల వెంకట్, సింగం అంజయ్య, నాయకులు గోధుమల ఉపేందర్, కన్నం రాజేందర్, వడ్డెబోయిన బిక్షపతి,చేతి శ్రీనివాస్, నరుగుల ఆనంద్, కన్నం రవీందర్, పూజారి రాజు, సోమనబోయిన సత్యం, అంబటి రఘుబాబు, నరుగుల రవికుమార్, కన్నం నరేందర్, నరుగుల బలరాం శంకర్, కన్నం చంద్రశేఖర్ , డోలి ప్రేమ్ సాగర్, సింగారపు త్రినాధ్, మైస కుమారస్వామి, తవిడబోయిన వీరేంద్ర, తవిడ బోయిన శ్రీనివాస్, పూజారి రాజు, టుంగుటూరి నర్సింగరావు, నరుగుల రాజేష్, కన్నం రాము, వంగల రోహిత్‌లి తదితరులు పాల్గొన్నారు. బోనాల వేడుకల్లో మహిళలు, యువత, పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొనడంతో జూబ్లీ పుర--సారధి నగర్ ప్రాంతం పండుగ శోభను సంతరించుకుంది. భక్తుల సంతోషోత్సాహాల మధ్య ముత్యాలమ్మ బోనాల పండుగ వేడుకలు ఘనంగా ముగిశాయి.

# మాణిక్యారం గ్రామంలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల వేడుకలు

**భక్తిశ్రద్ధలతో అమ్మవారికి ప్రత్యేక పూజలు.. భారీగా పాల్గొన్న గ్రామస్తులు**

**కారేపల్లి, ఆగస్టు 23 (భద్రాద్రి న్యూస్ ):**
శ్రావణమాసం సందర్భంగా కారేపల్లి మండలం మాణిక్యారం గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామ మహిళలు బోనాలతో, నేలతాళాలతో ఉత్సాహంగా ఊరేగింపుగా బయలుదేరి బొడ్రాయి వద్ద ఉన్న ముత్యాలమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలోని ఆడబిడ్డలను ఆహ్వానించి సంప్రదాయబద్ధంగా బోనాల పండుగను నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి భక్తిశ్రద్ధలు చాటుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, సకల సంపదలు సమృద్ధిగా కలగాలని ముత్యాలమ్మ తల్లిని భక్తులు ప్రార్థించారు. అమ్మవారి చల్లని దీవెనలు గ్రామ ప్రజలందరిపై ఉండాలని కోరుకుంటూ భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ బోనాల వేడుకల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పండుగను విజయవంతంగా నిర్వహించారు.



# ఆటో డ్రైవర్ కుటుంబానికి అండగా నిలిచిన కాంగ్రెస్ సీనియర్ నేతలు

**బి.సి.మరిగూడెంలో గగ్గూరి రాంబాబు దశదిన కార్యక్రమంలో పాల్గొన్న నేతలు.**

**కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చిట్టెం వాసు, బట్టి మల్లయ్య.**



**వెంకటాపురం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 23**
వెంకటాపురం మండలం బి.సి.మరిగూడెం డబుల్ బెడ్ రూం కాలనీలో ఇటీవల మరణించిన ఆటో డ్రైవర్ గగ్గూరి రాంబాబు దశదిన కార్యక్రమం ఈరోజు జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటాపురం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చిట్టెం వాసు, బట్టి మల్లయ్య పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. వారితో పాటు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ మద్దుకూరి అనిల్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# దాడిలో గాయపడిన SERP ఉద్యోగికి మార్కెట్ చైర్మన్ పరామర్శ

**గౌరారపు నరసింహారావును పరామర్శించిన తెల్లం సీతమ్మ.**

**కుటుంబానికి అండగా ఉంటామని భరోసా.**



**దుమ్ముగూడెం భద్రాద్రి న్యూస్ ఆగస్టు 23**
దుమ్ముగూడెం మండలానికి చెందిన రాజు-ప్రా ఉద్యోగి గౌరారపు నరసింహారావు పై ఇటీవల కొందరు వ్యక్తులు కత్తితో దాడి చేయగా తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి వచ్చారు.

ఈ నేపథ్యంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ ఆయనను పరామర్శించారు. ఆరోగ్యం మెరుగుపడే వరకు విశ్రాంతి తీసుకోవాలని, కుటుంబానికి అండగా ఉంటామని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అన్నే సత్యాలు, సర్పంచ్ పొడియం సుబ్బారావు, రేగుబల్లి ఉపసర్పంచ్ షాఖ ఖాదర్ బాషా, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి మోతుకూరి శ్రీకాంత్, నాయకులు అల్లాడి వెంకటేష్, వెంకన్న రాజు, గోనె మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి ,ఆగస్టు 23 (భద్రాద్రిన్యూస్ ):**



తన కూతురు నితీష పెళ్లికి హాజరు కావలసిందిగా కోరుతూ ఖమ్మం వాస్తవ్యులు ఆకుల సతీష్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ లీడర్ వద్దిరాజు రవిచంద్రను కలిసి ఆహ్వానించారు.ఆకుల సతీష్-రమాదేవి దంపతుల కుమార్తె నితీష పెళ్లి ఈనెల 28వతేదీ రాత్రి 10:08 గంటలకు ఖమ్మంలోని కిరాణం-జాగ్రీ మర్చంట్స్ ఏసీ ఫంక్షన్ హాలులో కట్టమూరి సీతారామయ్య (లేట్)-విజయలక్ష్మీ దంపతుల కుమారుడు కల్యాణ్ కుమార్ తో జరుగుతుంది.ఈ సందర్భంగా సతీష్ ఎంపీ రవిచంద్రను ఆదివారం సాయంత్రం కలిసి శుభలేఖను అందజేసి హృదయపూర్వకంగా ఆహ్వానించారు.

# ముత్యాలమ్మ తల్లి బోనాల వేడుకల్లో పాల్గొన్న కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి





**కోదాడ, ఆగస్టు 23(భద్రాద్రి న్యూస్):**

కోదాడ పట్టణంలో అత్యంత వైభవంగా జరుగుతున్న ముత్యాలమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనం ఎత్తుకొని పట్టువస్త్రాలు, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలంతా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎర్నేని కుసుమ వెంకటరత్నం బాబు, వైస్ చైర్మన్ దేవరపల్లి మల్లేశ్వరి, కమిషనర్ రమాదేవి, స్థానిక వార్డు కౌన్సిలర్ షాబుద్దీన్, ఇతర కౌన్సిలర్లు వార్డు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# యువత అడుగులు సన్మార్గంలోనే సాగాలి

**మత్తు, మైనర్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి**

**కారేపల్లి ఎస్సై బైరి గోపి**

**కారేపల్లి, ఆగస్టు 23 (భద్రాద్రి న్యూస్ ):**



యువత చెడు వ్యసనాలు, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని కారేపల్లి ఎస్సై బైరి గోపి సూచించారు. జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొని లక్ష్యం వైపు ముందుకు సాగాలని, తాత్కాలిక ఆకర్షణలకు లోనై భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.

### తల్లిదండ్రులే తొలి గురువులు

తల్లిదండ్రులను గౌరవిస్తూ, గురువులు చూపించే మంచి మార్గంలో యువత నడవాలని ఎస్సై గోపి సూచించారు. తల్లిదండ్రులే తొలి గురువులని, వారిని దైవంతో సమానంగా గౌరవించాలని అన్నారు. విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుల పట్ల కూడా గౌరవభావంతో మెలగాలని సూచించారు.

### మత్తుకు తలవంచితే గమ్యం ఆగిపోతుంది

"దేనికీ తలవంచకుండా ముందుకు సాగవచ్చు.. కానీ మత్తుకు తలదించితే నీ గమ్యం అక్కడి నుంచే ఆగిపోతుంది" అని ఎస్సై గోపి అన్నారు. యువత మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటూ చదువు, క్రీడలు, ఉద్యోగం, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు.

### మైనర్లకు వాహనాలు ఇవ్వొద్దు

తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని, డ్రైవింగ్‌కు అర్హత లేని వారు వాహనాలు నడపడం ప్రమాదకరమని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. అతివేగం, వాహనం నడుపుతూ సెల్‌ఫోన్ వినియోగానికి దూరంగా ఉండాలని అన్నారు.

### "నాకంటూ ఒక కుటుంబం ఉంది" అని గుర్తుంచుకోవాలి

వాహనం నడిపే ప్రతి ఒక్కరూ "నాకంటూ ఒక కుటుంబం ఉంది.. నా కోసం ఇంటివద్ద వారు ఎదురు చూస్తున్నారు" అనే విషయాన్ని గుర్తుంచుకోవాలని ఎస్సై గోపి సూచించారు. ప్రతి ప్రయాణాన్ని సురక్షితంగా ప్రారంభించి, సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని కోరారు.

### సైబర్ మోసాలపై అప్రమత్తత అవసరం

ప్రజలు సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు. గుర్తుతెలియని ఫోన్‌కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకులను నమ్మవద్దని, ఓటీపీ, బ్యాంకు ఖాతా వివరాలను ఇతరులతో పంచుకోవద్దని హెచ్చరించారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930కు సమాచారం అందించాలని తెలిపారు. యువత క్రమశిక్షణ, బాధ్యతతో ముందుకు సాగుతూ కుటుంబానికి, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఎస్సై బైరి గోపి ఆకాంక్షించారు.

# ప్యాసింజర్ రైలు కోసం ఆర్యవైశ్యుల ఉద్యమం






**ఒక్క పిలుపుతో భారీగా తరలివచ్చిన ఆర్యవైశ్యులు**

**ఇల్లందు టౌన్ ,ఆగస్టు 23( భద్రాద్రిన్యూస్ ):**

ఇల్లందు ప్రాంత ప్రజల చిరకాల డిమాండ్ అయిన ప్యాసింజర్ రైలును తక్షణమే పునరుద్ధరించాలనే డిమాండ్‌తో రిలే నిరాహార దీక్ష చేస్తున్న కంచర్ల శ్రీనివాస్ గారికి ఇల్లందు ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సంఘీభావం తెలిపారు.

ఈ సందర్భంగా వాసవి క్లబ్, వనిత క్రౌన్ ఆధ్వర్యంలో ఇల్లందు ఆర్యవైశ్యులు ర్యాలీగా తరలివచ్చి, ప్యాసింజర్ రైలు పునరుద్ధరణ కోరుతూ కేంద్ర రైల్వే మంత్రివర్యులకు, సంబంధిత రైల్వే ఉన్నతాధికారులకు అందజేయాల్సిన రిప్రజెంటేషన్‌ను సమర్పించారు.

ఇల్లందు బొగ్గుకు పుట్టినిల్లు అని, ఈ ప్రాంతంలో వేలాది కార్మిక కుటుంబాలు నివసిస్తున్నాయని వారు పేర్కొన్నారు. విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు, కార్మికులు, రైతులు, సామాన్య ప్రజల రాకపోకలకు ప్యాసింజర్ రైలు ఎంతో కీలకమని తెలిపారు.

రైలు సౌకర్యం లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రయాణ భారం కూడా పెరిగిందని పేర్కొంటూ ఇల్లందు ప్రజల సమస్యను కేంద్ర ప్రభుత్వం, రైల్వే శాఖ తక్షణమే పరిష్కరించాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే మంచి పని ఏదైనా, ప్రజా ప్రయోజనం కోసం జరిగే పోరాటం ఏదైనా ఆర్యవైశ్యులు ముందుండి మద్దతు ఇవ్వడం తమ బాధ్యతగా భావిస్తారని వారు స్పష్టం చేశారు. ఒక్క పిలుపుతో పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ ఐక్యతను చాటిన ప్రతి ఒక్క ఆర్యవైశ్య పెద్దకు, యువతకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

"ప్యాసింజర్ రైలు ఇల్లందు ప్రజల హక్కు -- సాధించే వరకు పోరాటం ఆగదు" అని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ మరియు వనిత క్రౌన్ అధ్యక్షులు కటకం సత్యేంద్ర కుమార్ , కటకం అలేఖ్య , ప్రధాన కార్యదర్శి తీర్దాల నాగరాజు , కోశాధికారి బోనగిరి రమేష్ , ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుగూరి నగేష్ కుమార్ , వాసవి క్లబ్ జోన్ చైర్మన్ బోనగిరి రవి కిరణ్ , వాసవి క్లబ్ ఆఫీసర్స్ చిదిరాల లింగయ్య , అర్వపల్లి రాధాకృష్ణ , జొన్నల ఉపేందర్ నాద్ గుప్తా , చంద్రుపట్ల రోషయ్య , యెలుగురి మధుబాబు , సైఫా రాజశేఖర్ , ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర నాయకులు పల్లెర్ల చంద్రశేఖర్ , తాటిపల్లి సుబ్బారావు , పసుమర్తి వాసు , కటకం బాలకృష్ణ , ఇల్లందు ఆర్యవైశ్యులు గౌరిశెట్టి కృష్ణ , గ్రందె సురేష్ , దొడ్డా రాజు , ఓబిలిశెట్టి వెంకటేశ్వర్లు , రాయపూడి కిషోర్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలిపారు.

# బంజారా సంస్కృతిలో తీజ్ పండుగకు ప్రత్యేక స్థానం

**ప్రకృతితో పాటు అందరినీ ఒకే చోట కలిపే మహోన్నత పండుగ తీజ్**

**భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్**

కారేపల్లి, ఆగస్టు 23 (భద్రాద్రి న్యూస్ రాములు ): బంజారా (లంబాడా) సమాజం అనాదిగా ప్రకృతిని ప్రేమిస్తూ, ప్రకృతితో మమేకమై జీవిస్తున్న సమాజమని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. బంజారా జీవన విధానంలో ప్రకృతి, భూమి, పంటలు, పశుసంపదకు విశేష స్థానం ఉందని, బంజారా సంస్కృతిలోని విశిష్ట పండుగల్లో తీజ్ పండుగకు ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు.

భాగ్యనగర్ తండాలో గత తొమ్మిది రోజులుగా యువతులు తీజ్ పండుగ సందర్భంగా అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం తీజ్ నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుళ్లకు నైవేద్యాలు సమర్పించి, బంజారా సంప్రదాయ నృత్యాలతో సంబరాలు చేసుకున్నారు. తీజ్ పండుగ బంజారా సంప్రదాయాలు, సంస్కృతిని ప్రతిబింబించడంతో పాటు ప్రజలందరినీ ఒకే చోటకు చేర్చే



మహోన్నత పండుగగా నిలుస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గుగులోత్ భీముడు నాయక్, బానోత్ రాందాస్ నాయక్, లకావత్ దామ్లా, భగవాన్ దాస్, హాతీయ, బాబా, తోప్య, బానోత్ రాంచందర్, బానోత్ మంగీలాల్, లావుడ్యా ఈర్య, భూక్యా తారాచంద్, వీరన్న, గాంధీ, రాంబాబు, గోబ్రియ, బాబు తదితరులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మండలంలో పలు గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లి పూజలు





**కామేపల్లి ఆగస్టు 23 (భద్రాద్రిన్యూస్):-**

కామేపల్లి మండలం లో పలు గ్రామాల్లో ముత్యాలమ్మ తల్లి కి పూజలు నిర్వహించారు. మండలంలోని కామేపల్లి,జాస్తిపల్లి, ముచ్చర్ల,పాత లింగాల గ్రామాల్లో తెల్లవారుజామున మహిళలు జల బిందెలతో ముత్యాలమ్మ తల్లికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం బోనాల సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని పంటలు బాగా పండాలని తమను పిల్లా పాపలను పశు వులు,గేదెలను చల్లగా చూడాలని మొక్కులు మొక్కారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సర్పంచ్ లు అజ్మీర బుల్లి,ధరావత్ నాగమణి,లూసీ, కిన్నెర సుజాత, గ్రామాల పెద్దలు మల్లెంపాటి శ్రీనివాసరావు, శివయ్య,రామ్ రెడ్డి జగన్నాథరెడ్డి జాస్తిపల్లి ఉప సర్పంచ్ దేవండ్ల శైలజ తదితరులు పాల్గొన్నారు.

